# కరోనా వైరస్ సంక్రమణ వ్యాప్తి నివారణకై **అత్యవసర(ఎమర్జెన్సీ) పరిస్థితి జారీచేయబడినది**

తొయమ ప్రిఫెక్చర్లో, కొత్త కరోనావైరస్ బారిన పడిన వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. అంతేకాకుండా ఇన్ఫెక్షన్ మార్గం తెలియని కేసుల సంఖ్య కూడా పెరుగుతుండడంతో రోజువారీ కార్యకలాపాలతో ఈ వ్యాధి సంక్రమించే ప్రమాదం పెరుగుతోంది. అందువల్ల, జాతీయ అత్యవసర (ఎమర్జెన్సీ) ప్రకటన యొక్క లక్ష్య ప్రాంతం అన్ని ప్రిఫెక్చర్లకు వర్తిస్తుందనే వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని మేము కూడా వీలైనంత వేగంగా మరియు తగిన విధంగా స్పందిస్తున్నాము.

వైద్యులు, నర్సులు వంటి వైద్య సిబ్బంది పగలు, రాత్రి అనే తేడా లేకుండా మనకోసం ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. అయితే, భవిష్యత్తులో, వ్యాధి సోకిన వారి సంఖ్య మరింత విస్తరిస్తే, సాధారణ వైద్య పరీక్షలు మరియు అత్యవసర చికిత్సలకు ఆటంకం ఏర్పడుతుందనే ఆందోళన ఉంది. మరియు ప్రిఫెక్చర్‌లోని వైద్య వ్యవస్థ కూడా చాలా ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది.

అవసరమైన సంఖ్యలో ఆసుపత్రి పడకలను భద్రపరచడం, సంక్రమణ వ్యాప్తిని నివారించడానికై అవసరమైన చర్యలను పూర్తిగా అమలు చేయడం వంటి వైద్య సేవా వ్యవస్థ మెరుగుకై చర్యలు మరియు అత్యవసర ఆర్థిక చర్యలను ప్రోత్సహించడం వంటి వాటి ద్వారా ప్రిఫెక్చర్ అన్ని ప్రయత్నాలు చేస్తూనే ఉంటుంది. ప్రిఫెక్చర్ పౌరులు , వ్యాపారాలు కూడా “నేను మాత్రం బాగా ఉన్నాను , నాకేం పర్లేదు” అనే మనస్తత్వాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని మనవి చేస్తున్నాను .

ప్రిఫెక్చర్ యొక్క పౌరులందరూ కూడా తమను తాము నివారణతో సంరక్షించుకోవడంతో పాటు ,మీ ద్వారా మీకుటుంబం మరియు ఇతరులకు సోకకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఈ సంక్షోభం యొక్క తీవ్రతను అర్థం చేసుకొని సహకరించాలని హృదయపూర్వకంగా అభ్యర్తిసున్నాను.

అంతేకాకుండా , ప్రిఫెక్చర్ ద్వారా అత్యయిక సెలవు ప్రకటించమని కోరబడిన పరిశ్రమలు, సంస్థలు కూడా పూర్తిగా సహకరించాలని కోరుతున్నాను.

ఇట్లు
ఇషియి తకకజు
తొయమ ప్రిఫెక్చర్ గవర్నర్